# ఉగాది మినీ కథల పోటీ

## 12 కథలకు రు.3000/-లు
## 6 కథలకు రు. 600/- కన్సొలేషన్ బహుమతులు

### తెలుగు కళాసమితి, న్యూజెర్సీ ఆధ్వర్యాన

అమెరికాలో నివశిస్తున్న తెలుగువారు తమ మాతృభాష మీద ప్రేమతో తెలుగు రచయితలపై అభిమానంతో వారిని ప్రోత్సహించడానికి మినీ కథల పోటీని 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక' ద్వారా నిర్వహించాలని నిశ్చయించారు. ఈ కథలన్నీ ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో ముందుగా అచ్చవుతాయి. కథ వారపత్రిక పేజీ (1/4 డెమ్మీ) సైజులో అచ్చులో రెండు పేజీలకు ఎట్టి పరిస్థితిలోనూ మించరాదు. ఇతివృత్తం సామాజికం, శైలి సరళమైన భాషలో విదేశాలలో వున్న ఆంధ్రులకు ఆబాలగోపాలానికి అర్థమయే రీతిలో వుండాలి. ఈ కథలను తిరిగి 'తెలుగు కళాసమితి, న్యూజెర్సి' ఆధ్వర్యాన వెలువడే హోమ్ మేగ్‌జైన్ "తెలుగు జ్యోతి"లో నెలకు ఒక కథ చొప్పున 18 మాసాలు 18 కథలు పునర్ముద్రితం అవుతాయి.

తెలుగు కళాసమితి, న్యూజెర్సి తరపున 'ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక' నిర్వహించే మినీ కథల పోటీలో రచయిత్రులు, రచయితలు యితోధికంగా పాల్గొని తమ ఉత్తమ రచనలతో యీ ప్రయత్నాన్ని సఫలం చేస్తారని ఆశిస్తున్నాము.

## 12 కథలకు ఒక్కొక్క కథకు రు. 250/- బహుమతి
## 6 కథలకు ఒక్కొక్క కథకు రు.100/-లు కన్సొలేషన్ బహుమతి

**పాటించవలసిన నిబంధనలు:**

* కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి.
* కథలు అనుకరణ, అనువాదం కాదని, తమ స్వంతమని హామీ రాతలో యివ్వాలి.
* బహుమతికి యోగ్యమైన కథల నిర్ణయంపై తుది తీర్పు ఎడిటర్‌దే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
* ఈ బహుమతులు రచయిత(త్రు)లకు అమెరికాలోని తెలుగు కళాసమితి, న్యూజెర్సి వారు అందజేస్తున్నారు.
* ప్రచురణకు అంగీకరించని, పోటీలో బహుమతులు పొందని కథలను త్రిప్పి పంపడం సాధ్యం కాదు. స్టాంపులు అంటించిన కవర్లు జతపరచనక్కర్లేదు.
* కథ రాతలో 3 1/2 అర రావులకు మించి వుండరాదు.
* కలం పేరు వాడినప్పుడు విధిగా తమ అసలుపేరు, చిరునామా స్పష్టంగా రాయాలి.
* ఈ కథలతోపాటు 12 మంచి కార్టూన్లకు రు. 50 బహుమతి యిస్తాము. కార్టూన్లను ఆఫీసుకు వచ్చిన వాటి నుంచి స్వీకరిస్తాము. ఇవి 'తెలుగు జ్యోతి'లో ప్రకటిస్తారు.

రచయితలు, రచయిత్రులు తమ కథలను

**తెలుగు కళాసమితి, న్యూజెర్సి వారి ఉగాది "మినీ కథల పోటీ" కి 15-3-1986 తేదీ లోపుగా పంపాలి.**

—ఎడిటర్

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టుబాక్సు నెం. 712,
విజయవాడ—520 010.

# కాలమ్ దాటని కథ

రవి స్వతహాగా తెలివైన వాడు. అతడు తెలివిని చదువులో చూపేవాడు కాదు. అతడు ఏ.వి.యస్.జూనియర్ కాలేజీలో ఇంటర్ సి.ఇ.సి. చదువుతున్నాడు. అతడు లెక్చరర్‌లను క్లాసులో అల్లరి చేసేవాడు. ఆ రోజు ఆ కాలేజీకి ఒక కొత్త లెక్చరర్ వచ్చాడు. అతని

## సమయస్ఫూర్తి

పేరు రామకృష్ణ. ఇంగ్లీషు లెక్చరర్. సెకండవర్ అతనికి సి.ఇ.సి.లో క్లాసుంది. సెకండవర్‌లో సి.ఇ.సి.క్లాసులోనికి అడుగు పెట్టాడు. రామకృష్ణ తనను పరిచయం చేసుకుంటూ "డియర్ స్టూడెంట్స్! నా పేరు రామకృష్ణ. ఇంగ్లీషు లెక్చరర్‌ని. మీకు గ్రామర్ క్లాస్‌కు వస్తాను. ఇకపోతే నేను ఈ కాలేజీకి గల పేరు విన్నాను. ఎప్పటి నుంచో ఈ కాలేజిలో పని చేయాలనుకున్నాను. నా కోరిక యిన్నాళ్ళకు నెరవేరింది. ఇంతకు మునుపు ఈ కాలేజి ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్‌లో నలుగురు ఉండేవారు. ఇప్పుడు నాతో కలిపి ఐదుగురయ్యారు పంచ పాండవుల్లా" అని అన్నాడు.

అప్పుడు రవి లేచినిలబడి "సర్!మీరు ఇంగ్లీషు లెక్చరర్లను పాండవులతో పోల్చారు. నాదో సందేహం సర్. పంచ పాండవులు ఒకే భార్యను పంచుకున్నారు కదా! మరి మీరైదుగురు ఎవర్ని పంచుకుంటారు"? అని మొదట్లోనే గ్రామర్ పాయింట్ తీశాడు.

గతుక్కుమన్నాడు రామకృష్ణ. అతడీవిధంగా ప్రశ్నిస్తాడని కలలో కూడా అనుకోలేదు. రెండు క్షణాలాగాక చిరునవ్వుతో "మిస్టర్! నీవన్నట్లు పాండవులు ఒక భార్యను పంచుకున్నారు. మేము ఇంగ్లీషు లెక్చరర్స్ కనుక 'ఇంగ్లీషు'ను ఐదుగురం పంచుకున్నాము" అన్నాడు రామ కృష్ణ సమయస్ఫూర్తిగా.

అటువంటి సమాధానం వస్తుందని ఊహించని రవి తల దించుకున్నాడు సిగ్గుతో.

—నేదునూరు చంద్రశేఖర్